జూన్ 21 తరువాయి

### బాల్య దశ

- 17, 18వ శతాబ్దాల్లోనే బాల్యం అనే భావన ఏర్పడిందని తెలుస్తుంది
- జాన్‌లాక్ – విద్యా తాత్విక రచనలతో బాల్యం గురించి ప్రస్తావన ప్రారంభమైందని చెప్పవచ్చు. ఈ రకం ఆలోచనలు–రచనలకు బాలలను పరిపూర్ణత సాధించిన వయోజనులుగా గుర్తించేవారు
- వికాసాత్మపరంగా, జైవికంగా బాల్యాన్ని శైశవం నుంచి వయోజన దశకు మధ్య ఉన్న కాలాన్ని గుర్తించారు
- ఫిలిప్ ఏరిస్ అనే చరిత్రకారుని రచన 'సెంచరీ ఆఫ్ చైల్డ్‌హుడ్'లో బాల్యం అనేది ఒక సహజ సిద్ధం కాదని ఏర్పరిచిన భావంగా గుర్తించారు
- 16వ శతాబ్దం అంతంలో బాల్యం గురించి భావనలు యూరప్‌లో పెయింటింగ్, పాఠశాల రికార్డుల్లో, శిలా శాసనాల్లో, కొందరి రచయితల రచనల్లో కనిపించిందని ఫిలిప్ ఏరీస్ పేర్కొన్నాడు
- ప్రజలు, బాలలు ఒక ప్రత్యేకమైన వారని, అమాయకులని వారికి భద్రత, శిక్షణ అవసరమని గుర్తించారు
- జాన్‌లాక్ తత్వవేత్త తన రచనల్లో బాల్యంలోని పిల్లల మనసు ఏమిరాయని నల్లబల్ల వంటిదని ట్యాబ్యులా రసా పేర్కొన్నాడు
- 20వ శతాబ్దం ప్రారంభానికి బాల్యం పట్ల నవీన దృక్పథాలు ఏర్పడటం మొదలైంది
- చైల్డ్ అంటే బ్రౌన్ ఇంగ్లిష్–తెలుగు నిఘంటువు ప్రకారం బిడ్డ అని, పిల్లకాయ అని పత్రికా పద కోశం ప్రకారం చైల్డ్ అంటే పిల్లవాడు, చిన్నవాడు/చిన్నది, బాలుడు/ బాలిక, ఆడబిడ్డ/ మగబిడ్డ, శిశువు లేక వత్స అని అర్థం
- 1989లో యూఎన్‌వో బాలల హక్కులను ప్రసాదించినప్పుడు 18 ఏళ్లు వయస్సులోపు ఉన్న వారిని బాలురుగా గుర్తించింది.
- దేశంలో 14 ఏళ్ల వయసులో ఉన్నవారిని బాలులుగా 15 నుంచి 18 ఏళ్లు ఉన్న వారిని మైనర్లుగా గుర్తించింది
- చైల్డ్‌హుడ్ అంటే బాల్యం అని, పసితనం అని, చిన్నతనం అని నిఘంటువులు పేర్కొంటున్నాయి. బాల్యదశ కాలాన్ని బాల్యంగా మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు గుర్తించారు. అంటే బాల్యంలో పిల్లలు కొంటెగా, తుంటరిగా, అనాలోచితంగా, సాధుస్వభావంతో అమాయకంగా ఉండే మానసిక స్థితినే బాల్యంగా పేర్కొన్నారు.
- కుప్పుస్వామి బాల్యదశను 'శైశవ దశ నుంచి యవ్వనారంభ దశ వరకు ఉన్న కాలం'గా పేర్కొన్నారు
- అనేక మంది మనో విజ్ఞానవేత్తలు '3 నుంచి 12 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న కాలాన్ని' బాల్యదశగా పేర్కొన్నారు
- దీనిలో 3–6 సంవత్సరాల వయసు పూర్వ బాల్యదశగా, 7–12 సంవత్సరాల వయసును ఉత్తర బాల్యదశగా పేర్కొన్నారు
- మెక్‌మిలన్ విద్యార్థి నిఘంటువు (1981) ప్రకారం 'బాల్యదశ అంటే పుట్టినప్పటి నుంచి కౌమార దశ వరకు ఉన్న కాలం'
- ఫిలిప్ ఏరిస్ (1962) బాల్యదశ గురించి చెప్తూ, ప్రస్తుతం మనం శైశవ దశ, కౌమార దశల మధ్య గల కాలాన్ని బాల్య దశగా పేర్కొంటున్నారు. కానీ బాల్య దశ భావనలో ఎన్నో చారిత్రక అంశాలు ఉన్నట్లు పేర్కొన్నారు.
- భారతీయ జనాభా గణనలో 14 ఏళ్లలోపు వయసు గల వారిని బాలురుగా పేర్కొంటారు. అయితే ది జువైనల్ జస్టిస్ యాక్ట్ (కేఆర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) 2000 ప్రకారం 18 ఏళ్ల లోపు వయసు గల వారిని బాలురుగా పేర్కొన్నారు.

# అభ్యసనకు మార్గాలు.. శిశు వికాస సిద్ధాంతాలు

టెట్ ప్రత్యేకం

సైకాలజీ



- బడి బయట ఉన్న పిల్లలందరూ బాల కార్మికులే. ఎందుకంటే బడికి రాని పిల్లలు ఏదో ఒక పనిలో (కనీసం ఇంట్లో తమకున్న చిన్న పిల్లలను జాగ్రత్తగా చూడటం) ఉంటారు
- సాధారణంగా బాలలు పాక్షికంగా గాని, పూర్తిగా కాని ఆర్థిక కార్యకలాపాల్లో పాల్గొంటే వారిని బాల కార్మికులుగా పేర్కొంటాం
- పిల్లలు వారి బాల్యాన్ని, వారి సామర్థ్యాన్ని, గౌరవాన్ని పోగొట్టి వారి భౌతిక, మానసిక వికాసానికి హాని కలిగించే పనుల్లో నియమిస్తే వారే బాల కార్మికులు అని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ నిర్వచించింది.
- భారతదేశ జనాభా గణన (2001), 17 సంవత్సరాల వయసులోపు పిల్లలు పరిహారం/వేతనం/లాభం పొంది లేదా పొందకుండా ఆర్థిక ఉత్పత్తి కార్యకలాపాల్లో పాల్గొన్న వారిని బాల కార్మికులుగా నిర్వచించింది
- ది మైనింగ్ యాక్ట్ ఆఫ్ 1952లో 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు గల పిల్లలు గనుల్లో పనిచేయడాన్ని నిషేధించింది
- యునిసెఫ్ గణాంకాల ప్రకారం భారతదేశంలో సుమారు 28 మిలియన్ పిల్లలు పనుల్లో నిమగ్నమయ్యారు

**బాలల పీడనం/దురాచారం**

- ప్రపంచం శాస్త్ర సాంకేతిక, విద్యారంగాల్లో ఎంతో పురోగాభివృద్ధి సాధిస్తున్న బాల పీడనం లేదా దురాచారం అనేది మనకు అనేక చోట్ల కనపడుతుంది
- తల్లిదండ్రులు గాని, సంరక్షకులు గాని, వారి చర్యల ద్వారా లేదా కావాల్సినవి చేయడంలో లోపం ద్వారా, బాలలకు గాయం, మరణం, ఉద్వేగ హాని లేదా తీవ్రమైన హాని కలిగే ప్రమాదం ఉంటే దాన్ని బాలల పీడనంగా చెప్పవచ్చు
- భారత ప్రభుత్వం 2012లో ది ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్ ప్రవేశపెట్టింది. అలాగే చైల్డ్ లైన్ పేరుతో 1098 అనే టోల్ ఫ్రీ నంబర్ ద్వారా వారి రక్షణ చర్యలు చేపట్టింది
- సమాజంలోని సామూహిక ప్రమాణాలకు, సంప్రదాయాలకు, ఆచారాలకు, విలువలకు లోనై సఖ్యత, పరస్పర సహకార స్వభావాలు పెంచుకోవడమే సామాజీకరణం అని ఫ్రీమన్–షావెల్ అభిప్రాయపడ్డారు
- పిల్లలకు తమ జీవితంలో తటస్థపడే మొదటి వ్యక్తులు తల్లిదండ్రులు. వారు ఎదుర్కొనే లేదా పాల్గొనే మొదటి సాంఘిక సంస్థ కుటుంబం
- పిల్లల వివిధ వికాసాలకు కుటుంబం ప్రాధాన్యం వహిస్తుందని మనోవిజ్ఞాన వేత్తల, సాంఘిక వేత్తలు అభిప్రాయం. కుటుంబం మూడు ప్రముఖ కార్యాలను నిర్వహిస్తుందని విట్‌మర్ హెచ్, కోటిన్‌స్కీ ఆర్ (1972) పేర్కొన్నారు. అవి
  1. పిల్లలకు తగిన వాత్సల్యాన్ని ఇవ్వడం
  2. శైశవం నుంచి వయోజన దశ వరకు వారిలో సాంఘిక విలువలు పెంపొందించడం
  3. సమాజంలో తాదాత్మ్యాన్ని కల్పించడం
- ఇతర సమవయసు బృందాలతో పిల్లలు ఆడుకోవడం, పాటలు పాడటం, చర్చించడం, కలిసి మెలసి తిరగడం, ఒకే రకమైన సామూహిక ఇష్టాన్ని ప్రకటించడం మొదలైనవి సాంఘిక ప్రవర్తనలకు నిదర్శనాలు అయితే అందరికీ ఒకే రకమైన సాంఘిక పరిధి ఉండదు. వైయక్తిక భేదాలను బట్టి దానిలో వ్యత్యాసాలు ఉంటాయి
- కలుపుగోలుతనం, చొరవ ఉన్న వ్యక్తులకు ఎక్కువ మంది స్నేహితులుంటారు. దీనికి తోడు సాంఘిక హోదాను అనుసరించి కుటుంబ జీవిత నమూనా కూడా భిన్నంగా ఉంటుంది
- అటువంటి భిన్నత్వం గృహ నిర్వహణ, భార్యాభర్తల అనుబంధాలు, కుటుంబ విలువలు, క్రమశిక్షణ మొదలైన అంశాల ద్వారా వ్యక్తమవుతుంది
- విభిన్న మనస్తత్వాలు గల తల్లిదండ్రుల వల్ల శిశువు ప్రవర్తన ఏ విధంగా ఉంటుంది అనే అంశంపై రాడ్‌కె (1946) పరిశీలన చేశాడు
- కుటుంబ సాంఘిక హోదా కూడా చాలా వరకు ఆర్థిక హోదాపై ఆధారపడి ఉంటుంది
- ఆర్థికలేమి వల్ల తల్లిదండ్రుల్లో కలిగే ఆత్రుత, పోషణ లేకపోవడం మొదలైన కారకాలు వ్యక్తుల్లో మానసిక గాయాలను రేపుతాయని టాగార్డెన్ (1946) అభిప్రాయపడ్డారు
- పిల్లల పెంపకం : పిల్లల పెంపకం అనేది బాల్య దశలో చాలా కీలకమైన అంశం. ఈ దశలో పిల్లలు పొందిన ప్రతి అనుభవం వారి బాల్య దశ నిర్మితి పైన, వారి భవిష్యత్ మూర్తిమత్వం పైన ప్రభావం చూపే అవకాశం ఉంది
- సిగ్మండ్ ఫ్రాయిడ్ (1856–1939) పిల్లల పెంపక విధానాలు, తల్లిదండ్రులు ప్రవర్తించే శైలులు పిల్లల మూర్తిమత్వంపై ప్రభావాన్ని చూపుతాయని తన మనోలైంగిక సిద్ధాంతంలో పేర్కొన్నారు
- అదేవిధంగా ఎరిక్ ఎరిక్‌సన్ (1959) కూడా తన మనో సాంఘిక సిద్ధాంతంలో పిల్లలు తమ చిన్నతనంలో పిల్లల్లో నమ్మకం – అపనమ్మకం, స్వయం ప్రతిపత్తి – సందేహం మొదలైన సాంఘిక క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటారని వాటిని పరిష్కరించే విధానంలో పొందిన అనుభవాలు వారి మూర్తిమత్వాన్ని తీర్చి దిద్దుతాయని తెలిపారు
- స్పైరా (2005) ప్రకారం, పెంపక విధానం అనేది వారి పిల్లల సామాజీకీకరణకు నిర్దిష్ట ప్రవర్తనలను సూచిస్తే, పెంపక శైలి అనేది వారు పిల్లలకు కల్పించే ఉద్వేగ వాతావరణాన్ని సూచిస్తుంది
- తల్లి వయసుకు, గర్భధారణకు అనుగుణ్యత పొందడానికి చాలా దగ్గర సంబంధం ఉందని, మొదటి బిడ్డకు, రెండో బిడ్డకు మధ్య ఎక్కువ తేడా లేకపోతే తల్లి మాతృత్వం విసుగు పుడుతుందని వాలిన్, రిలే (1950)ల అభిప్రాయం
- రాడ్కే (1946) ప్రకారం తల్లిదండ్రులు, పిల్లలకు మధ్య గల బాంధవ్యాల్లో అతి ముఖ్యమైనవి – తల్లిదండ్రులు పిల్లలపై అధిక సంరక్షణ, అనుమతి చూపడం, సమ్మతి, తిరస్కృతి, ప్రాబల్యం, విధేయత, మొదలైనవి పిల్లల సమగ్రాభివృద్ధిపై ప్రభావాన్ని చూపిస్తాయి


శివపల్లి
సైకాలజీ ఫ్యాకల్టీ
టీఎస్, ఏపీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్

### సమవయస్కుల ప్రభావం

- రూబిన్, బకొస్కీ, పార్కర్(2006)ల ప్రకారం బాలలు మొదట తమకు సామీప్యంలో ఉన్న వారితో కలిసి సమ వయస్క బృందాలుగా ఏర్పడతారు
- పిల్లలు తమ సమ వయస్క బృందాలతో గడిపే సమయం పెరిగే కొద్దీ వారిలో వారు ఒకరినొకరు ప్రవర్తనలను ప్రోత్సహించడం, నిరుత్సాహపరచడం ద్వారా నమూనా ప్రవర్తనల అనుకరణ ద్వారా, సమవయస్కుల బృందాలు ఏర్పరచుకొనే నియమాల ద్వారా సాంఘికీకరణ పెంపొందించడానికి అవకాశాలు పెరుగుతాయి. (రూబిన్, బకొస్కీ, పార్కర్ 2006)
- పాఠశాల సంస్కృతి అనేది పాఠశాలలో ఏర్పాటు చేసిన నిబంధనలను, నమ్మకాలను, విలువలను, నిర్వహించే ఉత్సవాలు, ఆచారాలను ప్రతిబింబిస్తుంది పాఠశాల సంస్కృతి అనే భావనను విల్లార్డ్ వాలర్ అనే సామాజికవేత్త 1932లో 'ది సోషియాలజీ ఆఫ్ టీచింగ్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. అతని ప్రకారం ప్రతి పాఠశాలకు తనదైన సంస్కృతి ఉంటుంది. దీనిలో బాలల ప్రవర్తన, సంబంధాలను నిర్మించేందుకు గల పాఠశాలలో పాటించాల్సిన ఆచారాలు, నైతిక నియమావళి మొదలైనవి ఇమిడి ఉంటాయని వాలర్ పేర్కొన్నారు
- పాఠశాలలో వైయక్తిక, సహకార సంబంధమైన సంస్కృతులు ఉంటాయని ఫుల్లన్, హర్ గ్రీవెస్ (1976) తెలిపారు. పాఠశాల సంస్కృతిపై ఉపాధ్యాయుల మూర్తిమత్వం ప్రధానోపాధ్యాయుడి నాయకత్వ లక్షణం ప్రభావితం చూపుతాయి. పిల్లలు ఎక్కువ సమయాన్ని పాఠశాలలోనే గడుపుతారు. కాబట్టి పాఠశాల సంస్కృతి వారి భౌతిక, సాంఘిక, మానసిక, ఆధ్యాత్మిక, నైతిక వికాసాలపై ప్రభావం చూపుతుంది
- స్కిన్నర్ (1964) పాఠశాలలో పిల్లల్లో అభివృద్ధి చెందిన సంబంధాలు వారి ధనాత్మక వికాసంలో కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు
- పాఠశాల సంస్కృతి బాలల ప్రవర్తనలో ఏది ముఖ్యం? ఏది విలువైనది? అనే అంశాలపై దృష్టి సారించేలా చేస్తుందని పీటర్సన్, డీల్ (2003) పేర్కొన్నారు.
- ఉపాధ్యాయుల అంచనాలు విద్యార్థుల సాధనను ఎంతగానో ప్రభావితం చేస్తాయి. వీరి ఫలితాల్లో ఉన్నత అంచనాలు విద్యార్థుల పనితీరు పెంచడానికి దారి తీసింది. ఇలా ఉన్నత అంచనాలు మెరుగైన ప్రదర్శనకు దారి తీయడాన్ని 'పిగ్మేలియన్ ఫలితం' అంటారు. కాబట్టి ఉపాధ్యాయులు తార్కికంగా ఆలోచించి పిల్లల నుంచి ఫలితాలను ఆశిస్తే ఫలితాల సాధన సంతృప్తికరంగా ఉండి పిల్ల సాధన పెంపొందుతుంది.

### విద్య, ఉద్యోగ సమాచారం

#### ఎన్ఆర్ఎస్‌సీలో...

**హైదరాబాద్‌లోని ఇస్రో పరిధిలోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:**34
- **పోస్టులు:** రీసెర్చ్ సైంటిస్ట్, ప్రాజెక్ట్ సైంటిస్ట్, ప్రాజెక్ట్ అసోసియేట్, జేఆర్ఎఫ్
- **అర్హతలు:** ఎమ్మెస్సీ, ఎంఈ/ఎంటెక్, పీజీ లేదా డాక్టోరల్ లేదా తత్సమాన కోర్సులు ఉత్తీర్ణత.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 11
- **వెబ్‌సైట్:** https://www.nrsc.gov.in

#### రైల్వేలో 6180 ఖాళీలు

**దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రైల్వే రీజియన్లలో టెక్నీషియన్ పోస్టుల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) సెంట్రలైజ్డ్ ఎంప్లాయ్‌మెంట్ నోటిఫికేషన్ (02/2025) విడుదల చేసింది.**

- **మొత్తం ఖాళీలు:** 6180
- **పోస్టులు:** గ్రేడ్–1 సిగ్నల్ టెక్నీషియన్–180 ఖాళీలు, గ్రేడ్–3 టెక్నీషియన్– 6000 ఖాళీలు ఉన్నాయి.
- **ప్రారంభ వేతనం:** సిగ్నల్ టెక్నీషియన్ పోస్టులకు రూ. 29,200/-
- **టెక్నీషియన్ పోస్టుకు రూ. 19,900/-**
- **అర్హతలు, వయస్సు, ఎంపిక విధానం తదితరాలు అన్ని జూన్ 28న ఆర్ఆర్‌బీ విడుదల చేయనున్నది.**
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 28
- **వెబ్‌సైట్:** www.rrbsecunderabad.gov.in

#### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- టెట్– 2025: సైకాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

(జూన్ 17 తరువాయి)

# 'భారతరత్న' పొందిన మొదటి సంగీత విద్వాంసుడు?

టెట్ ప్రత్యేకం

పాలిటీ



**73. షెడ్యూల్డు కులాలు(SC), షెడ్యూల్డు తెగల (ST) వర్గాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు 'ప్రమోషన్లలో రిజర్వేషన్ల'కు ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగ భద్రతను కల్పించారు? (ఎ)**
ఎ. 85వ రాజ్యాంగ సవరణ చట్టం
బి. 87వ రాజ్యాంగ సవరణ చట్టం
సి. 88వ రాజ్యాంగ సవరణ చట్టం
డి. 89వ రాజ్యాంగ సవరణ చట్టం

**74. E.W.S (Economically Weaker Sections) వర్గాల వారికి ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో 10 శాతం రిజర్వేషన్లు నిర్దేశిస్తున్న ఆర్టికల్ 16(6)ను ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు? (బి)**
ఎ. 102వ రాజ్యాంగ సవరణ చట్టం
బి. 103వ రాజ్యాంగ సవరణ చట్టం
సి. 104వ రాజ్యాంగ సవరణ చట్టం
డి. 105వ రాజ్యాంగ సవరణ చట్టం

**75. కింద పేర్కొన్న అంశాల్లో సరైన జవాబును గుర్తించండి? (బి)**
ఎ. విద్య, ఉద్యోగాల్లో EWS వర్గాల వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన మొదటి రాష్ట్రం– గుజరాత్
బి. విద్య, ఉద్యోగాల్లో EWS వర్గాల వారికి రిజర్వేషన్ లభించాలంటే కుటుంబ వార్షిక ఆదాయం రూ. 8 లక్షల లోపు ఉండాలి
సి. విద్య, ఉద్యోగాల్లో EWS వర్గాల వారికి రిజర్వేషన్ లభించాలంటే 5 ఎకరాల కంటే తక్కువ వ్యవసాయ భూమి ఉండాలి
డి. విద్య, ఉద్యోగాల్లో EWS వర్గాల వారికి రిజర్వేషన్ లభించాలంటే 100 చదరపు అడుగుల కంటే తక్కువ విస్తీర్ణం ఉన్న ఇల్లు ఉండాలి
ఎ. ఎ, బి, సి సరైనవి
బి. ఎ, బి, సి, సరైనవి
సి. ఎ, బి, డి సరైనవి
డి. ఎ, బి, డి సరైనవి

**76. అస్పృశ్యత/ అంటరాని తనానికి సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి? (ఎ)**
ఎ. అంటరానితనాన్ని ఒక పాపంగా గాంధీజీ పేర్కొన్నారు
బి. ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనం నిషేధం
సి. 1955లో 'అస్పృశ్యత నేర నిషేధ చట్టం' రూపొందింది
డి. అస్పృశ్యత నేర నిషేధ చట్టం 1955, నవంబర్, 19 నుంచి అమల్లోకి వచ్చింది
ఎ. ఎ, బి, సి, డి సరైనవి
బి. ఎ, బి, సి సరైనవి
సి. ఎ, బి, డి సరైనవి
డి. బి, సి, డి సరైనవి

**77. అస్పృశ్యత అనే పదాన్ని ఉపయోగించ రాదని కర్ణాటక హైకోర్టు తీర్పునివ్వడంతో 'అస్పృశ్యత నేర నిషేధ చట్టాన్ని' 1976లో ఏ విధంగా మార్చారు? (బి)**
ఎ. నేర నిషేధ పరిరక్షణ చట్టం
బి. పౌరహక్కుల పరిరక్షణ చట్టం
సి. హరిజన, గిరిజన వర్గాల రక్షణ చట్టం
డి. అణగారిన వర్గాల రక్షణ చట్టం

**78. పౌరహక్కుల పరిరక్షణ చట్టం, 1976 ప్రకారం కింది ఏ అంశాన్ని నేరంగా పరిగణిస్తారు?(డి)**
ఎ. ఆరాధనా స్థల ప్రవేశాన్ని లేదా ఆరాధించడాన్ని వ్యక్తులకు నిరాకరించడం
బి. అస్పృశ్యతను సంప్రదాయ, మత, తాత్విక కారణాలతో సమర్థించడం
సి. దుకాణాల్లో, హోటళ్లలో, వినోద స్థలాల్లో ప్రవేశాన్ని నిరాకరించడం
డి. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అస్పృశ్యత గురించి బోధించడం
ఎ. ఎ, బి, సి సరైనవి
బి. ఎ, సి, డి సరైనది
సి. ఎ, బి, డి సరైనవి
డి. ఎ, బి, సి, డి సరైనది

**79. 'పౌరహక్కుల పరిరక్షణ చట్టం, 1976' ప్రకారం నేరం రుజువైతే విధించే శిక్షను గుర్తించండి?(ఎ)**
ఎ. 6 నెలల నుంచి 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష
బి. 3 నెలల నుంచి 6 నెలల వరకు జైలుశిక్ష
సి. 3 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాల జైలుశిక్ష
డి. 5 సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల జైలుశిక్ష

**80. 'షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలపై' అకృత్యాల నిరోధక చట్టానికి సంబంధించి సరైన జవాబును గుర్తించండి? (సి)**
ఎ. ఈ చట్టాన్ని 1989లో రూపొందించారు
బి. ఈ చట్టం 1990, జనవరి 30 నుంచి అమల్లోకి వచ్చింది
సి. ఈ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలంటే ' Sub- Inspector' స్థాయి అధికారి విచారణ అవసరం
డి. ఈ చట్టం ప్రకారం నేరం రుజువైతే నిందితులకు మరణ శిక్ష కూడా విధిస్తారు
ఎ. ఎ, బి, సి సరైనవి
బి. బి, సి, డి సరైనవి
సి. ఎ, బి, డి సరైనవి
డి. ఎ, బి, సి, డి సరైనవి

**81. రాజ్యాంగంలోని ఆర్టికల్, 18కు సంబంధించి సరైన జవాబును గుర్తించండి? (బి)**
ఎ. ఆర్టికల్ 18(1)– విద్యాపరమైన, మిలిటరీపరమైన బిరుదులు తప్ప ప్రభుత్వం ఏ ఇతర బిరుదులను ఇవ్వరాదు
బి. ఆర్టికల్ 18(2)– విదేశాలు ఇచ్చే బిరుదులను భారతీయ పౌరులు స్వీకరించరాదు
సి. ఆర్టికల్ 15(3) – ఒక వ్యక్తి భారత పౌరుడు కాకపోయినప్పటికీ, భారతదేశంలో ప్రభుత్వ పదవిని నిర్వహిస్తుంటే అతడు రాష్ట్రపతి అనుమతి లేకుండా విదేశాలు ఇచ్చే బిరుదులను స్వీకరించరాదు
డి. ఆర్టికల్ 18(4) ప్రధానమంత్రి అనుమతితో విదేశాలు ఇచ్చే బిరుదులను భారతీయ పౌరులు స్వీకరించవచ్చును.
ఎ. ఎ, బి, సి, డి సరైనవి
బి. ఎ, బి, సి సరైనవి
సి. ఎ, సి, డి సరైనవి
డి. బి, సి, డి సరైనవి

**82. 1954లో 'భారతరత్న' పురస్కారాన్ని పొందిన వారిలో లేనివారిని గుర్తించండి?**
ఎ. చక్రవర్తుల రాజగోపాలాచారి
బి. సర్వేపల్లి రాధాకృష్ణన్
సి. సి.వి. రామన్
డి. బాబూ రాజేంద్రప్రసాద్

**83. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి?**
ఎ. భారతరత్న పురస్కారం పొందిన తొలి మహిళ– ఇందిరాగాంధీ
బి. మరణాంతరం భారత రత్న పురస్కారం పొందిన తొలి వ్యక్తి– లాల్ బహదూర్ శాస్త్రి
సి. భారతరత్న పురస్కారం పొందిన మొదటి క్రీడాకారుడు– విశ్వనాథన్ ఆనంద్
డి. భారతరత్న పురస్కారం పొందిన మొదటి సంగీత విద్వాంసులు– ఎం.ఎస్. సుబ్బులక్ష్మి
ఎ. ఎ,బి, సి, డి సరైనవి
బి. ఎ, బి, డి సరైనవి
సి. ఎ, బి, సి సరైనవి
డి. బి, సి, డి సరైనవి

**84. 'భారతరత్న' పురస్కారానికి సంబంధించి సరైన జవాబును గుర్తించండి? (ఎ)**
ఎ. 1954లో జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం ప్రారంభించింది
బి. 1977లో మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం రద్దు చేసింది
సి. 1980లో ఇందిరాగాంధీ ప్రభుత్వం పునరుద్ధరించింది
డి. 1989లో వీపీ సింగ్ ప్రభుత్వం రద్దు చేసింది
ఎ. ఎ, బి, సి సరైనవి
బి. ఎ, బి, సి, డి సరైనవి
సి. ఎ, సి, డి సరైనవి
డి. ఎ, బి, డి సరైనవి

**85. ప్రాథమిక హక్కుల్లో ఆర్టికల్ 19 నుంచి 22 మధ్య పేర్కొన్న 'స్వేచ్ఛ, స్వాతంత్ర్యపు హక్కు'ను భారత రాజ్యాంగానికి ఆత్మ వంటిదని ఎవరు అభివర్ణించారు? (సి)**
ఎ. డా. బీఆర్ అంబేద్కర్
బి. జస్టిస్ మహ్మద్ హిదయతుల్లా
సి. జస్టిస్ సిక్రీ
డి. నళినీ రంజన్ సర్కార్

**86. రాజ్యాంగంలోని ఆర్టికల్, 19లో పేర్కొన్న స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి?**

| | |
|---|---|
| ఎ. ఆర్టికల్ 19(1)ఎ | 1) వివిధ సంఘాలను ఏర్పాటు చేసుకొని హక్కు |
| బి. ఆర్టికల్ 19(1)బి | 2) భావ ప్రకటనా, వాక్‌స్వాత్ర్యపు హక్కు |
| సి. ఆర్టికల్ 19(1)సి | 3) ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలు నిర్వహణ |
| డి. ఆర్టికల్ 19(1)డి | 4) దేశంలో స్వేచ్ఛగా సంచరించే హక్కు |

ఎ. ఎ–3, బి–1, సి–4, డి–2
బి. ఎ–2, బి–3, సి–1, డి–4
సి. ఎ–2, బి–3, సి–4, డి–1
డి. ఎ–4, బి–3, సి–1, డి–2

**87. రాజ్యాంగంలోని ఆర్టికల్, 19లో పేర్కొన్న స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి?**

| | |
|---|---|
| ఎ. ఆర్టికల్ 19(1) ఇ | 1. దేశంలో ఎక్కడైన స్థిరనివాసం ఏర్పాటు చేసుకునే హక్కు |
| బి. ఆర్టికల్ 19(1) ఎఫ్ | 2. ఇష్టమైన వృత్తి, వ్యాపారాన్ని నిర్వహించే హక్కు |
| సి. ఆర్టికల్ 19(1) జీ | 3. ఆస్తిని సంపాదించుకోవడం, అనుభవించడం అన్యాక్రాంతం చేయడం |

ఎ. ఎ–1, బి–2, సి–3
బి. ఎ–3, బి–1, సి–2
సి. ఎ–1, బి–3, సి–2
డి. ఎ–2, బి–1, సి–3

**88. ఆర్టికల్ 19(1)ఎ లో పేర్కొన్న 'భావ ప్రకటనా స్వేచ్ఛ' లో అంతర్భాగంగా ఉన్న అంశాన్ని గుర్తించండి?(ఎ)**
ఎ. పత్రికాస్వేచ్ఛ, వాణిజ్య ప్రకటనల స్వేచ్ఛ, బంద్‌లకు వ్యతిరేకమైన స్వేచ్ఛ
బి. మౌనంగా ఉండే స్వేచ్ఛ, నిరసన వ్యక్తం చేసే స్వేచ్ఛ
సి. ప్రభుత్వ కార్యకలాపాల గురించి తెలుసుకునే స్వేచ్ఛ
డి. టెలిఫోన్ సంభాషణలను ట్యాపింగ్ చేసే స్వేచ్ఛ
ఎ. ఎ, బి, సి సరైనవి
బి. ఎ, బి, సి, డి సరైనవి
సి. ఎ, బి, డి సరైనవి డి. ఎ, సి, డి సరైనవి

**89. భావ ప్రకటన స్వేచ్ఛకు భౌగోళిక పరిమితులు లేవని, విదేశాల్లో పర్యటించే భారతీయ పౌరుల భావప్రకటన స్వేచ్ఛపై భారత ప్రభుత్వం పరిమితులు విధించరాదని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా తీర్పునిచ్చింది? (డి)**
ఎ. హరీష్ ఉప్పల్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
బి. టీకే రంగరాజన్ Vs స్టేట్ ఆఫ్ తమిళనాడు కేసు
సి. సుబ్రహ్మణ్యస్వామి Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
డి. మేనకాగాంధీ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

**90. సాధారణ పౌరుడు సైతం ఏ సమయంలోనైనా జాతీయ పతాకాన్ని ఎగురవేయవచ్చునని, అది అతని భావ ప్రకటనా హక్కులో అంతర్భాగమని సుప్రీం కోర్టు ఏ కేసు సందర్భంగా తీర్పునిచ్చింది? (బి)**
ఎ. శ్రేయా సింఘాల్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
బి. నవీన్ జిందాల్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
సి. బాబూలాల్ పరాటే Vs స్టేట్ ఆఫ్ బాంబే కేసు
డి. దిగంబర ప్రసాద్ Vs స్టేట్ ఆఫ్ కర్ణాటక

**91. ప్రజల ప్రాణాలకు, శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉంటే మెజిస్ట్రేట్ ఏ చర్యను చేపడతారు? (ఎ)**
ఎ. క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ 1973 ప్రకారం 144వ సెక్షన్ విధింపు
బి. క్రిమినెల్ ప్రొసిజర్ కోడ్ 1973 ప్రకారం 147వ సెక్షన్ విధింపు
సి. క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ 1973 ప్రకారం 171వ సెక్షన్ విధింపు
డి. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1975 ప్రకారం 149వ సెక్షన్ విధింపు

**92. ఇండియన్ పీనల్ కోడ్(IPC) లోని 141వ సెక్షన్ ప్రకారం ఐదుగురు(5) లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు సమావేశం కావడం ఏ పరిస్థితుల నేపథ్యంలో నేరం అవుతుంది? (బి)**
ఎ. ప్రభుత్వాధికారులను చట్టవ్యతిరేకమైన పనులను చేయాలని ఒత్తిడి చేయడం, భయపెట్టడం
బి. శాసనాన్ని లేదా చట్టబద్ధ ప్రక్రియను ప్రతిఘటించడం
సి. వ్యక్తుల ఆస్తులను బలవంతంగా ఆక్రమించడం
డి. అల్లరి పనులు, ఆస్తులు ధ్వంసం
ఎ. ఎ, బి, డి సరైనవి
బి. ఎ, బి, సి, డి సరైనవి
సి. ఎ, బి, సి సరైనవి
డి. ఎ, సి, డి సరైనవి

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 73.ఎ | 74.బి | 75.బి | 76.ఎ | 77.బి |
| 78.డి | 79.ఎ | 80.సి | 81.బి | 82.డి |
| 83.బి | 84.ఎ | 85.సి | 86.బి | 87.సి |
| 88.ఎ | 89.డి | 90.బి | 91.ఎ | 92.బి |

శైలేంద్రరెడ్డి
ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్, వికారాబాద్